




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

శనివారం,
ఫిబ్రవరి 8, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


### ఇప్పట్లో లేనట్టేనా?.. కేబినెట్ విస్తరణపై
## రేవంత్ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: కుల గణన పక్కాగా చేశామని.. త్వరలో దీనిపై చట్టం కూడా తీసుకొస్తామని సీఎం రేవంత్ అన్నారు. పార్లమెంటులో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. మా సర్వేలో బీసీలు 5 శాతం పెరిగారు. సూర్యాపేట, గజ్వేల్‌లో సభలు నిర్వహిస్తాం. మంత్రివర్గ విస్తరణపై చర్చలు జరుగుతున్నాయి. నేను ఎవరి పేరు సిఫారసు చేయను. అధిష్టానం ఎవరిని నిర్ణయిస్తే వారు మంత్రులవుతారు" అని సీఎం రేవంత్ అన్నారు. "ఏదో ఒక హెూటల్లో నలుగురు కూర్చుంటే దాన్ని అసంతృప్తి అని ఎలా అంటారు?. రాహుల్ గాంధీతో నాకు ఎలాంటి గ్యాప్ లేదు ఇదంతా బీఆర్ఎస్ ప్రచారం. అన్ని విషయాలు ఎప్పటికప్పుడు మేము ఫోన్‌లో చర్చించుకుంటున్నాం. మేము నిర్వహించిన కుల గణనపై పార్లమెంటులోని రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ప్రచారంపై ఫోకస్ లేదు. ప్రస్తుతం మేము ఇచ్చిన హామీల అమలుపైనే దృష్టి పెట్టాం" అని రేవంత్ చెప్పారు. ఈ-ఫార్ములా రేసు స్కామ్‌లో ఆ కంపెనీకి నోటీసులు ఇచ్చాం. ఆ కంపెనీ స్పందించేందుకు సమయం అడిగింది. సమాధానం వచ్చిన తర్వాత తదుపరి కార్యచరణ ఉంటుంది. తొందరపడి ఎవరిని అరెస్ట్ చేయం. విద్యుత్ కొనుగోలు ఒప్పందాల్లో జరిగిన అక్రమాలపై జస్టిస్ లోకూర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రస్తుతం అడ్వకేట్ జనరల్ పరిశీలనలో ఉంది. ఏజీ ఒపీనియన్ తర్వాత దానిపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకుంటాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

### పార్టీ ఇన్‌చార్జి సునీల్ బన్సల్ రాష్ట్ర పర్యటన వాయిదా

### నేతల నుంచి అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పెండింగ్


### ఇంకా 19 సంస్థాగత జిల్లాలకు ఖరారు కాని అధ్యక్షులు

### పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు కూడా అభిప్రాయాలు తెలుసుకున్నాకే అధ్యక్షుడి ఎంపిక

హైదరాబాద్: రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎన్నిక ఎటూ తేలడం లేదు. అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలనే దానిపై స్థానిక నేతల అభిప్రాయాలు తెలుసుకునేందుకు శనివారం ఇక్కడకు రావాల్సిన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,

(మిగతా 2వ పేజీలో)

### కులగణన ఆధారంగానే
## స్థానిక సంస్థల్లో సీట్లు



### ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేతో సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ భేటీలో నిర్ణయం

### ఈ అంశంలో తెలంగాణ దేశానికే నమూనాగా నిలవాలన్న ఖర్గే, వేణుగోపాల్

### ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దని.. వారికి సమయం ఇవ్వాలని సూచన

### స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలని స్పష్టీకరణ.. గజ్వేల్ సభకు వచ్చేందుకు ఖర్గే ఓకే..

### పీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు.. 20 మందికిపైగా వైస్ ప్రెసిడెంట్లు..

### కార్యవర్గం ఏర్పాటుపై స్పష్టత.. నేడో రేపో ప్రకటించే అవకాశం

న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వంలోగానీ, పార్టీలోగానీ ఇకముందు తీసుకునే విధానపర నిర్ణయాలన్నింటికీ కులగణన ప్రాతిపదికగా ఉండాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో తెలంగాణ కాంగ్రెస్ నేతలు జరిపిన భేటీలో నిర్ణయించినట్టు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, నిధుల కేటాయింపుల్లో కులగణన లెక్కలను కొలమానంగా తీసుకుని ముందుకెళ్లాలని.. స్థానిక సంస్థల ఎన్నికలు మొదలు నామినేటెడ్ పోస్టులు, పీసీసీ పదవుల భర్తీ దాకా

(మిగతా 2వ పేజీలో)



## 9 గంటలపాటు విచారణ.. ఆవెంటనే ఆర్జీవీకి మరో షాక్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు మరో షాక్ తగిలింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటో మార్ఫింగ్ కేసులో శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఆయనను దాదాపు 9 గంటల విచారించారు. అయితే విచారణ అనంతరం బయటకు వచ్చిన ఆర్జీవీకి గుంటూరు సీఐడీ పోలీసులు పెద్ద షాక్ ఇచ్చారు.అమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి గుంటూరు సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ నెల 10న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, ఫోటో మార్ఫింగ్ కేసులో గుంటూరు పోలీసులు జరిపిన విచారణలో వర్మపై

(మిగతా 2వ పేజీలో)

## నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

న్యూఢిల్లీ: హస్తిన అధికార పీఠం ఎవరికి దక్కుతుందో మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెల్లడి కానున్నాయి. ఓట్ల లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. 19 కౌంటింగ్ కేంద్రాల్లో ఉదయం 8 గంటల నుంచి లెక్కింపు ప్రారంభం కానుంది. ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఈ నెల 5న ఒకే విడతలో ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో 60.54 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఓట్ల లెక్కింపు సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)



## 10న ఫ్రాన్స్‌కు.. 12న అమెరికాకు

### ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు ఖరారు

### ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి ఏఐ సదస్సుకు

### డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటన ఖరారయ్యింది. ఆయన ఈ నెల 10 నుంచి 12వ తేదీ దాకా ఫ్రాన్స్‌లో 13వ తేదీల్లో అమెరికాలో పర్యటిస్తారు. భారత విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ శుక్రవారం ఈ విషయం వెల్లడించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయేల్ మాక్రాన్‌తో కలిసి కృత్రిమ మేధ(ఏఐ) కార్యాచరణ సదస్సులో మోదీ పాల్గొంటారని చెప్పారు. అలాగే ఇండియా ఫ్రాన్స్ సీఈఓల సదస్సుకు హాజరవుతారని అన్నారు. ఫ్రాన్స్‌లోని ఇంటర్నేషనల్ థర్మోన్యూక్లియర్ ఎక్స్‌పరిమెంటల్ రియాక్టర్‌ను మోదీ సందర్శిస్తారని వెల్లడించారు.అమెరికా పర్యటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధానమంత్రి సమావేశమవుతారని పేర్కొన్నారు. మోదీ పర్యటనతో భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయని (మిగతా 2వ పేజీలో)

### మహారాష్ట్ర ఎన్నికల్లో
## భారీ అక్రమాలు

### ఓటరు జాబితాలో తీవ్ర అవకతవకలు

### ఈసీ స్పందించకుంటే కోర్టుకెళతాం: రాహుల్ గాంధీ

### రాత పూర్వకంగా బదులిస్తామన్న ఈసీ



న్యూఢిల్లీ: మహారాష్ట్ర ఎన్నికల్లో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాష్ట్రంలోని వయోజనుల కంటే నమోదైన ఓటర్లే ఎక్కువమంది ఉన్నారన్నారు. అయిదేళ్ల క్రితం కంటే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఐదు నెలల కాలంలో ఎక్కువ మంది పేర్లను జాబితాలో చేర్చారని చెప్పారు. 2024లో జరిగిన లోక్‌సభ ఎన్ని కలు, అసెంబ్లీ ఎన్నికలనాటి ఓటరు జాబి తాను ఇవ్వాలంటూ రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్‌లు, శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్‌పీ)లు కోరినా ఈసీ ఇప్పటి వరకు స్పందించలేదని ఆయన తెలిపారు. దీనిపై తాము చట్ట ప్రకారం ముందుకెళతామని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ శుక్రవారం ఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఎన్‌సీపీ(ఎస్‌పీ)నేత సుప్రియా సూలేలతో కలిసి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాలా మంది ఓటర్ల పేర్ల తొలగింపు లేక బదిలీ చేశారని, వీరిలో ఎక్కువ మంది దళితులు,

(మిగతా 2వ పేజీలో)



## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

### అమెరికాలోని ప్రతిష్ఠాత్మక నార్త్‌వెస్టర్న్ వర్సిటీ ప్రత్యేక ఆహ్వానం

### ఐబీసీ-2025 సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని విజ్ఞప్తి

### పదేండ్లలో హైదరాబాద్‌ను అవకాశాల గనిగా మార్చారని కితాబు

# హయత్ నగర్ శ్రీనివాస కాలనీలో వీధి కుక్కలకు భయపడుతున్న జనం!

## పిల్లలు స్కూలుకు వెళ్లాలన్న.. స్కూల్ నుంచి రావాలన్నా తల్లితండ్రుల రక్షణ ఎంతో అవసరం!

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ డిపో రోడ్డు శ్రీ శ్రీనివాస కాలనీ లో 10 నుంచి 20 వీధి కుక్కల వల్ల ఉదయం లేచినప్పటి నుంచి, వాకింగ్ చేసే వారికి, పనులపై వెళ్లే వారికి, ఉద్యోగరీత్యా రాత్రి ఆలస్యంగా వచ్చిన వారికి, పిల్లల స్కూలుకు పంపించే వరకు,సాయంత్రం స్కూల్ నుంచి పిల్లలు ఇంటికి వచ్చేవరకు, పిల్లలకు రక్షణగా తల్లితండ్రులు రక్షణగా ఉండాల్సి వస్తుంది, కాలనీ ప్రజలకు, పిల్లలకు,వృద్ధుల నుంచి, వాకింగ్ చేసే సీనియర్ సిటిజన్ వరకు, కుక్కలకు భయపడాల్సి వస్తుంది, తక్షణమే వీధి కుక్కల బారి నుంచి శ్రీనివాస కాలనీ ప్రజలను కాపాడవలసిందిగా, శ్రీ శ్రీనివాస కాలనీ కమిటీ సభ్యులను కాలనీ ప్రజలు కోరారు.

### వీధి కుక్కల భారీ నుంచి కాలనీ ప్రజలను కాపాడుకునే బాధ్యత మాది! అధైర్య పడొద్దు అండగా ఉంటాం.!



శ్రీనివాస కాలనీలో కుక్కల బెడద నుంచి కాలనీ ప్రజలకు విముక్తి చేయాలని, జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నోసార్లు విన్నపించుకున్నా మని తెలిపారు, ప్రతిసారి వాళ్ళు వచ్చి కుక్కలను పట్టుకోవడం జరుగుతుంది, వాటికి కూనీ ఆపరేషన్ చేసి మళ్లీ అదే కాలనీలో వదిలేయడం వల్ల, కాలనీలో కుక్కల సంఖ్య యధావిధిగా ఉంది అన్నారు. మన కాలనీ ప్రజల క్షేమం కోసం త్వరలో ప్రత్యేక చర్యలు తీసుకొని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు

**-శ్రీనివాస కాలనీ కమిటీ అధ్యక్షులు పైళ్ల సుదర్శన్‌రెడ్డి**



# యూత్ కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి మంత్రి చేయూత

## కుటుంబానికి అందజేసిన డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల

వార్తా మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 7 : యూత్ కాంగ్రెస్ లీడర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేయూతనిచ్చి అండగా నిలిచారు. యూత్ కాంగ్రెస్ యాదాద్రి జిల్లా మాజీ కార్యదర్శి కారుపోతుల వెంకన్న గౌడ్ తండ్రి యాకయ్య ఇటీవల మృతి చెందారు. మంత్రి వెంకట్ రెడ్డి శుక్రవారం వెంకట్ ను ఫోన్ లో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తాను అన్ని విధాల అండగా ఉంటానని, త్వరలో వచ్చి కలుస్తానన్నారు. డీసీసీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి మంత్రి వెంకట్ రెడ్డి పంపిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని వెంకట్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి తో పాటు కాంగ్రెస్ లీడర్లు యాకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, లీడర్లు పైళ్ల నర్సిరెడ్డి, తండ సత్తయ్య, జినుకల కనకయ్య, కేమిడి సైదులు, మెంట నగేష్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్, బుషిపాక రమేష్, కొణతం నరేందర్ రెడ్డి, ఎరసానిపల్లి సందీప్, గొలుసుల శ్రీశైలం, ఆలకుంట్ల శ్రీను, నిమ్మల రమేష్, బద్దిశెట్టి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్బీనగర్ లో అధికారులతో కుమ్మక్కై చెరువులు, కుంటలు అసైన్డ్ భూములను కబ్జా చేసిన గత బిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే అనుచరులు

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ఆరోపణ



ఎల్బీనగర్, 7 ఫిబ్రవరి : గత బిఆర్ఎస్ పాలనలో ఎల్బీనగర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే అనుచరులు అధికారులతో కుమ్మక్కై చెరువులు, కుంటలు, అసైన్డ్ స్థలాలను కబ్జా చేశారని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఆరోపించారు. అంతే కాకుండా అక్రమ నిర్మాణాలను, అనుమతులు లేకుండా సెల్లార్లతో భారీ నిర్మాణాలను ప్రోత్సహించారని ఆయన విమర్శించారు. అధికారులు ఇప్పటికీ గత ప్రభుత్వ నేతల మాటలే వింటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారని, అలాంటి వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నియోజకవర్గంలోని పలు కాలనీలలో మధుయాష్కీ గౌడ్ పర్యటించారు. సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ నిర్మాణాలతో సెల్లార్ల గుంతలు తీసి సామాన్యుల ప్రాణాలను తీస్తున్నారని, ఇందుకు ఎల్బీనగర్లో రెండు రోజుల కింద జరిగిన సెల్లార్ గోడ కూలి ముగ్గురు మరణించిన ఘటనే నిదర్శనం అన్నారు. అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేస్తానని, ఎల్బీనగర్ నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజకవర్గం గా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. చంపాపేట డివిజన్ లోని ఉదయ్ నగర్ కాలనీలో మధు యాష్కీ పర్యటించారు. వరద నీటి నాలా పనులు అసంపూర్తి గా ఉండడంతో తమ కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నామని మదుయాష్కి కి చెప్పి వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యక్షంగా నాలా ను పరిశీలించిన ఆయన ఎస్ ఎన్ డి పి డిఈతో మాట్లాడి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేసి నాలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలం వరకు సమస్య లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా కాలనీ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రదేశంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని, గంజాయి తీసుకుంటూ కాలనీవాసులను బెదిరిస్తున్నారని మొరపెట్టుకున్నారు. వెంటనే సరూర్నగర్ ఇన్స్పెక్టర్ తో మాట్లాడిన మధుయాష్కీ పెట్రోలింగ్ గస్తీని పెంచి ఆకతాయిలపై కఠినంగా వ్యవహరించాలని, కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. జోనల్ కమిషనర్ తో మాట్లాడిన మధుయాష్కీ ఉదయ నగర్ కాలనీవాసుల సమస్య పరిష్కరించాలన్నారు. వనస్థలిపురం డివిజన్లో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని మల్లికార్జున నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కీ పాల్గొన్నారు. మల్లికార్జున నగర్ కాలనీలో పార్కు, అభివృద్ధికి, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు నిధులు మంజూరు చేసేలా చూడారనీ, ఇందిరమ్మ, ఇల్లు రేషన్ కార్డులు ఇప్పించాలని మధుయాష్కీ ని కాలనీ వాసులు కోరారు. స్పందించిన ఆయన.. కాలనీలో త్వరలో పార్క్ పనులు ప్రారంభమవుతావని, డ్రైనేజీ, రోడ్లన్నీ పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే నిధులు మంజూరు చేయించామన్నారు. సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలని కోరగా.. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం నగరం అంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చ చేశామని గొప్పలు చెప్పారని, కానీ ఇప్పుడు ఎక్కడ కెమెరా లు లేవని కాలనీ వాసులు ఫిర్యాదు చేస్తున్నారన్నారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఇప్పిస్తామని పేర్కొన్నారు. వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీలో జరుగుతున్న నాలా నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. అండర్ పాస్ వద్ద నీళ్లు నిలుస్తుండడంతో కాలనీ మునిగిపోతుందని సమస్య పరిష్కరించాలని సూచించగా.. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. వెంకటరమణ కాలనీలోనూ పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. మధు యాష్కీ సహకారంతోనే పార్కు అభివృద్ధి, డ్రైనేజీ, రోడ్డు పనులకు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు, డివిజన్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జేఏసీ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం

రాజపేట, ఫిబ్రవరి 07(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో జెఎసి ఆధ్వర్యంలో పోస్ట్ కార్డు ఉద్యమం చేయడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,జిల్లా మంత్రి వెంకట్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి, ఇరిగేషన్ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పోస్ట్ కార్డులు పోస్ట్ ఆఫీస్ పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, రాజపేట మండలం రైతు జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చింతల దాస్, గంధ మల్ల సురేష్, కోయ రాజనర్సు, నీలం రాజయ్య, వద్ది బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




## విశ్వకర్మ లబ్ధిదారులకు కిట్టు అందజేత

మిర్యాలగూడ , ఫిబ్రవరి 7:- (వార్త మిర్రర్) : ప్రధాని నరేంద్ర మోదీ చేతి వృత్తులను బలోపేతం చేయడానికి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 18 కులాల వారికి వారి కుల వృత్తుల వారికి ఉచిత శిక్షణ అనంతరం వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడమే కాక సంబంధిత పనిముట్లును కూడా ఉచితంగా శుక్రవారం హనుమాన్ పేట కార్పెంటర్ మధుచారికి కిట్టును విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్, బీజేపీ పట్టణ అధ్యక్షులు తుమ్మలపల్లి హనుమంతరెడ్డి, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శి మల్లికార్జునచారి, రామాచారి, గౌరవ అధ్యక్షులు హనుమాచారి, సాంబశివారావు, సుబ్బారావు, సుబ్బారావు, రామారావు, హరిబాబు, జానకిరామ్, గడగొజు శేఖర్, వెంకటాచారి, నాగచారి అందించారు. ఈ పథకం 2028 వరకు కొనసాగుతుంది త్వరగా ఆన్లైన్ చేసుకోవాలనీ కోరారు.

## కులగణన కాదు,కాంగ్రెస్ ప్రభుత్వపు కుట్రల గణన

### బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్



నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : సమగ్ర కులగణన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది కులగణన కాదని, కాంగ్రెసు ప్రభుత్వము బీసీలను మోసం చేస్తున్న కుట్రల గణన అని, ఈ కులగణన ఏ లెక్కల ప్రకారం చూసినా బీసీలకు బొక్కలే కనబడుతున్నాయి అని బిజెపి ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. బీసీలను రాజకీయంగా అనగదొక్కేందుకే కుల గణనలో బీసీల సంఖ్యాను తక్కువ చూపిస్తున్నారు ఆని ప్రభుత్వంపై రవిగౌడ్ మండిపడ్డారు. బీసీలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చులకనగా వుంది అని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం డిక్లరేషన్ పత్రాలను తగలబెట్టి బీసీలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై రవి గౌడ్ మండిపడ్డారు.

## రమాబాయి 127వ జయంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన టిఆర్ఆర్ఎస్ నాయకులు



హైదరాబాద్, ఫిబ్రవరి 07(వార్త మిర్రర్): అంబేద్కర్ మనకు చదువు,బలం, గూడు, నీడ, స్వేచ్ఛగా బతికే జీవితం ఇచ్చాడు” అని మనలో విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరం చెప్పు కుంటున్నాం. ఇవన్నీ ఆయన మనకు ఇచ్చి తన కుటుంబానికి మాత్రం ఏమిచ్చాడు అని ప్రశ్నించుకుంటే ఆయన భార్య, మహా ఇల్లాలి పోరాటం కనిపిస్తుంది. కానీ వీటి అన్నిటి వెనుక ఉన్న త్యాగశీలిని ఆయన సతీమణి.భర్త భవిష్యత్తు కోసం, జాతి భవితవ్యం కోసం వేగంగా పరుగులెడుతుంటే ఆ మార్గంలో కుటుంబ సమస్యలు అనే ముల్లు ఆయ నకు గుచ్చు కోకుండా ఉండటానికి ఆ ముల్లు పై ఆమె చేతులు పెట్టి రక్తపు గాయాలతో ఆయనను మరింత ముందుకు సాగనంపిన స్త్రీ మూర్తి ,భర్త మార్గమే తన మార్గంగా భావించిన మహా ఇల్లాలు రమాబాయి అంబెడ్కర్ 127వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ నల్లకుంట శతాబ్ది భవనంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు సమ్మెట లక్ష్మణ్.



## నాచారం డివిజన్ సమస్యలపై జోనల్ కమిషనర్ కు వినతి పత్రం

నాచారం, ఫిబ్రవరి 7, వార్త మిర్రర్ : నాచారం డివిజన్లోని పలు సమస్యలపై ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధానంగా నాచారం ఓల్డ్ విలేజ్ లో ఇప్పటి వరకు 54 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందని తెలిపారు. ఇంకా మిగిలిన రోడ్లకు సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరడం జరిగింది. సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వార్డ్ కార్యాలయానికి లిఫ్ట్ సౌకర్యం లేక ప్రారంభోత్సవం చేయలేకపోతున్నాము కావున లిఫ్ట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ ముందుగా నాచారం విలేజ్ లో మిగిలిన సిమెంట్ రోడ్లకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని కార్పొరేటర్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## రామానుజ గణిత పోటీ పరీక్షలలో తమ ప్రతిభను కనబరిచిన భాష్యం విద్యార్థులు

ఎల్బీనగర్, 7 ఫిబ్రవరి : రామానుజం గణిత పోటీ పరీక్షలను వనస్థలిపురం భాష్యం పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. జిల్లా స్థాయిలో 3 వ తరగతి విద్యార్థి వి. గౌరవ్ మొదటి స్థానం, 5 వ తరగతి చదువుతున్న అంజలి సహస్ర జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచి తమ ప్రతిభను కనబరిచారు. చక్కటి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు భాష్యం విద్యాసంస్థల జెడ్ ఈవో అంకమ్మరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పోటీ పరీక్షలలో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచి తమ మేధాశక్తిని నిరూపించు కోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, హేమంత లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు అరుదైన గౌరవం



హైదరాబాద్: బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మాజీ మంత్రి కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రం, ఇవాన్‌స్టన్‌లోని ప్రతిష్మాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19న జరిగే 'కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025'కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్‌కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ రాశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందని, అది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్‌గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ వేదికగా భారత్‌లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించి, సాంకేతికరంగంలో వస్తున్న ఆ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.

### హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన తీరు స్ఫూర్తిదాయకం

ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని చెనాక్షా పేరొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాలగనిగా తీర్చిదిద్దడం అద్భుతమని కొనియాడారు. ఔత్సాహికులైన యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని వివరించారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ పదేండ్లలో రాష్ట్ర ఆర్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు.

స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరగని రీతిలో అభివృద్ధి సాధించేందుకు కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు కీలకపాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్దకాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకు అనుభవాలను విద్యార్థులకు వివరించాలని లేఖలో విజ్ఞప్తిచేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో సూచనలు చేయాలని కోరారు.

# ఎటూ తేలని బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక

రాష్ట్ర ఇన్‌చార్జి సునీల్ బన్సల్ పర్యటన వాయిదా పడింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడనుండగా, బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో బన్సల్‌ను ఢిల్లీలోనే ఉండాలని జాతీయ నాయకత్వం సూచించినట్టు సమాచారం. పార్టీకి సంబంధించి రాష్ట్రాన్ని 38 సంస్థాగత జిల్లాలుగా బీజేపీ విభజించింది. వాటిలో 19 జిల్లాలకు అంటే సగం జిల్లాలకు అధ్యక్షులను, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు మార్గం సుగమం అయ్యింది. ఈ ఎన్నికకు సంబంధించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర నాయకత్వం సిద్ధం చేశాక తదుపరి కార్యాచరణను చేపట్టనున్నారు. అయితే తొలుత జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల నుంచి బన్సల్ అభిప్రాయాలు సేకరించాల్సి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ఎన్నికల పర్యవేక్షకులు, కేంద్రమంత్రి శోభా కరాంద్లజే అధ్యక్షుడి నియామకానికి సంబంధించి మరోసారి రాష్ట్ర నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ జరుపుతారు. ఈమె నుంచి ఇందుకు సంబంధించిన వివరాలు అందాక, రాష్ట్ర అధ్యక్షుడి పేరును జాతీయ నాయకత్వం ప్రకటిస్తుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

### సైద్ధాంతిక నేపథ్యమా లేక ప్రజల్లో గుర్తింపా?

రాష్ట్ర అధ్యక్షుడి పదవి కోసం బీజేపీలో పాత%-%కొత్త నేతల మధ్య పోటీ తీవ్రంగా సాగుతోంది. ఎన్నో ఏళ్ల నుంచి పార్టీని నమ్ముకుని ఉన్న, బలమైన సైద్ధాంతిక నేపథ్యమున్న వారికే అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని పాత నాయకులు కోరుతున్నారు. ఇటీవల కొందరు నాయకులు ఢిల్లీ కూడా వెళ్లి మరోసారి జాతీయ నేతలకు ఈ విషయం విన్నవించినట్టు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో పార్టీ మరింత విస్తరించి, వచ్చే ఎన్నికల్లో అధికారం లోనికి రావాలంటే ప్రజల గుర్తింపుతో పాటు రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన వారికి అవకాశం కల్పించాలని ఇటీవలి మూడు, నాలుగేళ్ల కాలంలో పార్టీలో చేరిన కొత్త నాయకులు గట్టిగా కోరుతున్నారు. జాతీయ నాయకత్వం సైతం ఈసారి కొత్త వారికి అవకాశం కల్పింస్తే ఎలా ఉంటుందనే కోణంలో సమాలోచనలు జరుపుతున్నట్టు పార్టీలో ప్రచారం జరుగుతోంది. పాత వారికి అవకాశం కల్పిస్తే, తమకు ఆ పదవిని ఇవ్వాలని కోరుతున్న వారిలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డా.కాసం వెంకటేశ్వర్లు, ఇతర నేతలున్నారు. ఇంకోవైపు నుంచి ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, అర్వింద్ ధర్మపురి, ఎం.రఘునందన్ రావు, ఇతర నాయకులు తమను అధ్యక్షుడిని చేయాలని కోరుతున్నారు.

### సామాజిక సమతూకంపై భరోసా

ఇప్పటివరకు నియమించిన 19 జిల్లాల అధ్యక్షుల్లో సామాజిక సమీకరణలు సరిగా పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. మహిళలకు ఒక్కరికి కూడా అవకాశం లభించకపోగా, బీసీల్లోని కొన్ని కులాలను ఈ పదవుల కోసం పరిగణనలోకి తీసుకోలేదని నిరసనలు సైతం వ్యక్తమయ్యాయి. అయితే మిగిలిన 19 జిల్లాల అధ్యక్షుల నియామకం తర్వాత సామాజిక సమతుల్యత నెరవేరుతుందని, మొత్తంగా జిల్లా అధ్యక్షులతో పాటు రాష్ట్ర కార్యవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మహిళలకు కూడా తగిన ప్రాధాన్యత లభిస్తుందని పార్టీ ముఖ్య నేతలు చెబుతున్నారు.

### నేడు ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై భేటీ

శనివారం ఉదయం ఓ ప్రైవేట్ హొటల్లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహాలపై బీజేపీ కీలక భేటీ జరగనుంది. కేంద్ర మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు సహా ముఖ్య నేతలందరూ పాల్గొననున్నారు.





## అలరించిన సైన్స్ సినాప్స్ ప్రదర్శన

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మణికొండ బ్రాంచ్ లో శుక్రవారం సైన్స్ సినాప్స్-2025 నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం కృష్ణవేణి స్కూల్స్ చైర్మన్ ఎం.ఎం. షరీఫ్, ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన అంశాలు ఆలోచింపచేసేవిగా ఉన్నాయని వారు అన్నారు. జోనల్ ఇంచార్జి జహంగీర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

## 24 నుంచి ఎపి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు. సాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేమని సీఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని తాను విశ్వసిస్తానని అన్నారు. ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రుల ర్యాంకులపై గురువారం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే తమ ఆలోచనగా పేర్కొన్నారు. అందులో భాగంగానే ౄ÷ళ్లై క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చామని తెలిపారు. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదన్నారు. ఎవరినీ తక్కువ చేయడానికి కాదని సీఎం స్పష్టం చేశారు. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలమని, ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు.

## కులగణన ఆధారంగానే

# స్థానిక సంస్థల్లో సీట్లు

ఇదే ఫార్ములాను అనుసరించాలని నిశ్చయానికి వచ్చినట్టు తెలిపాయి.రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణతో పాటు పలు రాజకీయ అంశాలపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ తదితరులు శుక్రవారం ఖర్గేతో భేటీ అయ్యారు. పార్లమెంట్‌లోని ఖర్గే కార్యాలయంలో సుమారు గంటన్నర పాటు జరిగిన ఈ సమావేశంలో వివిధ అంశాలపై కూలంకషంగా చర్చించారు. అనంతరం పీసీసీ కూర్పుపై కేసీ వేణుగోపాల్‌తోనూ నేతలు విడివిడిగా భేటీ అయి తమ అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణలకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన అంశాన్ని రాష్ట్ర నేతలు ఖర్గేకు వివరించారు. దీనిపై రాష్ట్రంలోని నిమ్న వర్గాల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ అంశాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒక సభను ఏర్పాటు చేస్తామని.. ఆ సభలకు హాజరుకావాలని ఖర్గేను కోరారు. ఇందులో ఎస్సీ వర్గీకరణ అంశంపై గజ్వేల్‌లో నిర్వహించే సభకు వచ్చేందుకు ఖర్గే ఒకే చెప్పినట్టు తెలిసింది."జనాభా ప్రాతిపదికన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నది నాతోపాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాన ఉద్దేశం. కులగణనతో ఆయా వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మేం విశ్వసిస్తున్నాం. విద్య, ఉద్యోగం, ఉపాధి, నిధుల కేటాయింపులలో ఓబీసీ, గిరిజన, దళితులు, మైనార్టీలకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు ఉండాలి..."అని ఖర్గే సూచించారని సమాచారం.తెలంగాణలో కులగణన, దాని ఆధారంగా అమలు చేసే అంశాలు దేశానికే దిక్సూచిగా నిలవాలని పేర్కొన్నారని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సైతం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వర్గీకరణను పూర్తి చేసిన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర నేతలకు ఖర్గే సూచించినట్టు తెలిసింది.

### ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దు..

ఇటీవల కొందరు ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీ అంశం కూడా ఖర్గే వద్ద ప్రధానంగా ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. ఒకరిద్దరు మంత్రుల తీరు నచ్చక జరిగిన ఈ భేటీతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయని.. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దీన్ని ప్రజల్లో తీవ్రస్థాయిలో చర్చకు పెట్టిందని నేతలు ప్రస్తావించారని సమాచారం. అయితే దీనిపై ఇప్పటికే ఎమ్మెల్యేలతో మాట్లాడామని... ఏ విషయమైనా నేరుగా తమతోగానీ, అధిష్టానం పెద్దలతోగానీ మాట్లాడొచ్చని సూచించామని దీపాదాస్ మున్షీ, రేవంత్‌రెడ్డి వివరించినట్టు తెలిసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల్లో అసంతృప్తి రానివ్వొద్దని, వారితో ఎప్పటికప్పుడు చర్చించుకోవాలని, రెండు, మూడు నెలలకోసారి సీఎల్పీ భేటీలు నిర్వహించుకోవాలని ఖర్గే సూచించారని సమాచారం. బీఆర్ఎస్ బలంగా ఉన్న నేపథ్యంలో ఎలాంటి వదంతులు, తప్పుడు సంకేతాలకు ఆస్కారం ఇవ్వకూడదని స్పష్టం చేసినట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు పాలనకు పరీక్ష అని.. ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఖర్గే పేర్కొన్నట్టు తెలిసింది. పీసీసీ కార్యవర్గ కూర్పుపై ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లతో రాష్ట్ర నేతలు జరిపిన భేటీలలో కొంతమేర స్పష్టత వచ్చినట్లు తెలిసింది. నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను, 20 నుంచి 25 మంది వరకు వైస్ ప్రెసిడెంట్లను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. వర్కింగ్ ప్రెసిడెంట్లలో బీసీ, రెడ్డి, ఎస్టీ, మైనార్టీ వర్గాల వారు ఉండాలనే భావనకు వచ్చినట్టు సమాచారం. ఇక జిల్లా నేతల ఆమోదం ఉన్న చోట్ల డీసీసీ అధ్యక్షులను ఒకట్రెండు రోజుల్లో ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.



# నేడే ఢిల్లీ ఎన్నికల ఫలితాలు

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తాము వరుసగా మూడోసారి విజయం సాధించడం తథ్యమని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీ 2015లో 67 సీట్లు, 2020లో 62 స్థానాలు గెలుచుకుంది. అయితే, ఈసారి బీజేపీకి విజయావకాశాలు అధికంగా ఉన్నట్లు మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు స్పష్టంచేశాయి. ఢిల్లీలో 26 ఏళ్ల తర్వాత కమలం పార్టీ మళ్లీ అధికారంలోకి రాబోతోందని అంచనా వేశాయి. వరుసగా రెండుసార్లు ఘోర పరాజయం మూటగట్టుకున్న కాంగ్రెస్ ఈసారి ఆప్, బీజేపీలతో గట్టిగానే తలపడింది. అధికారం దక్కకపోయినా కొన్ని సీట్లయినా వస్తాయని కాంగ్రెస్ నేతలు ఆశలు పెట్టుకున్నారు.

కేజ్రీవాల్ ఇంటికి ఏసీబీ అధికారులు

ఓట్ల లెక్కింపునకు ఒక్కరోజు ముందు ఢిల్లీలో హైడ్రామా చోటుచేసుకుంది. బీజేపీ 'ఆపరేషన్ కమలం' ప్రారంభించిందని, తమ అభ్యర్థులను ప్రలోభపెట్టడానికి ప్రయత్నిస్తోందని, ఒక్కొక్కరికి రూ.15 కోట్ల చొప్పున నగదు, మంత్రి పదవులు ఇవ్వజూపిందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించడం సంచలనం సృష్టించింది. అధికారం సొంతం చేసుకోవడానికి బీజేపీ అడ్డదారులు తొక్కుతోందని ఆయన మండిపడ్డారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలని, లేకపోతే చట్టపరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనాకు సైతం ఫిర్యాదు చేశారు. కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై వి.కె.సక్సేనా స్పందించారు. నిజాలు నిగ్గుతేల్చడానికి ఏసీబీ దర్యాప్తు జరపాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. దాంతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. ఫిరోజ్‌షా రోడ్డులోని కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. ఆ సమయంలో ఆయన అందుబాటులోకి రాలేదు. దాంతో అధికారులు లీగల్ నోటీసు జారీ చేశారు. ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలని పేర్కొన్నారు.




# పోటీపరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్, అల్పాహారం

మిర్యాలగూడ , ఫిబ్రవరి 7:-( వార్త మిర్రర్) : లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ చార్టర్ అధ్యక్షుడు మురారి, భాగ్యలక్ష్మిల కుమారుడు రాఘవేంద్ర పుట్టినరోజు, శ్రీనివాస్ చౌదరి వారి అమ్మవారి లక్ష్మి వర్ధంతి సందర్భంగా వారు స్థానిక ఎంఆర్సిఆర్ స్మారక గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు చదువుకునే నిరుద్యోగ విద్యార్థినీ విద్యార్థులకు అల్పాహారం అరటి పండ్లు శుక్రవారం అందజేశారు. లయన్స్ క్లబ్ నిరుద్యోగులను ఈ విధంగా ప్రోత్సహించడం అభినందనీయమని మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లావూరి బాలునాయక్, అధ్యక్షుడు లింగయ్య లైబ్రరీలో అవసరం ఉండే పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో బిఎం.నాయుడు, దివ్యాంగ క్లబ్ అధ్యక్షుడు సింగు రాంబాబు, కోల సైదులు ముదిరాజ్, సేవిత శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు సింగరికొండ ప్రసాద్ పాల్గొన్నారు.

# సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలి

## ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ మొలుగరం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 7... ఆధునిక యుగంలో రాణించాలంటే సాంకేతకతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాల్సిందేనని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం అన్నారు. సీఈసీ సహకారంతో ఎడ్యుకేషనల్ డిజిటల్ ఫ్రాంటియర్, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ (మూక్స్) రూపకల్పనపై ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎమ్మార్సీ), ఓయూ నిర్వహించిన రెండు రోజుల జాతీయ కార్యశాల ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భవిష్యత్తు విద్యా విధానంలో అనూహ్య మార్పులు తథ్యమన్న ప్రొఫెసర్ కుమార్... అందుకు అనుగుణంగా సాంకేతికతను నేర్చుకున్న వాళ్లే రాణిస్తారని గుర్తు చేశారు. ఈఎమ్మార్సీ, సీఈసీ రూపొందిస్తున్న మాసివ్ ఆన్లైన్ కోర్సెస్ లో అధ్యాపకులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అధ్యాపకులు ఈ కార్యశాలలో పాల్గొనటం.... వారికి సాంకేతికత అందిపుచ్చుకోవటం పట్ల ఉన్న ఆసక్తికి నిదర్శనమని అన్నారు. అధ్యాపకుల నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరిచేందుకు అవసరైన చర్యలు తీసుకునేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. రెండు రోజుల కార్యశాలలో పాల్గొన్న 150 మందికి పైగా అధ్యాపకులు రోజువారీ పాఠ్య బోధనలో సాంకేతితను జోడించాలని సీఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జగత్ భూషణ్ నడ్డా సూచించారు. అధ్యాపకులు కనబరిచిన ఆసక్తి పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మరిన్ని కోర్సులు ఈఎమ్మార్సీ ద్వారా చేయాలన అధ్యాపకులకు సూచించారు. అత్యంత క్రమశిక్షణతో కార్యశాలను నిర్వహించిన ఈఎమ్మాఆర్సీ సిబ్బందిని అభినందించారు.

# యువత ఎటు నీ ప్రయాణం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) ఫిబ్రవరి 7 : ప్రపంచంలో జరిగే యుద్దాల గురించి అన్యాయాల గురించి ప్రతిరోజు ఆరా తీస్తూ మన పక్కనున్న మనుషుల్ని పట్టించుకోకుండా పక్కకు తప్పుకుంటున్నాం. అమ్మ ను వంట గదిలో వదిలిపెట్టి అమ్మకైన గాయాలను ఖాతరు చేయకుండా ఏం కూర వండావంటూ పైపైకి నవ్వుతూ అడుగుతున్నాం. నాన్నను డబ్బులు అడగడమే తప్పా నాన్న మన కోసం చేస్తున్న అప్పులెన్నీ కడుతున్న వడ్డీ లెన్నీ పడుతున్న పాట్లెన్నీ అడగడం మరిచిపోతున్నాం. మనకున్న ఎకరాలు ఎన్నో గుర్తుపెట్టుకొని నాన్న వాటిని కాపాడడానికి పడుతున్న కష్టాలను లోలోపల కార్చుతున్న కన్నీళ్లను గుర్తించలేకపోతున్నాం. బాధ్యతలు బరువులు మోసీ మోసీ కుంగిపోయిన నాన్న వెన్ను ను బక్కచిక్కిన అమ్మను కనీసం దగ్గరికి తీసుకోలేకపోతున్నాం. వీకెండ్ విందుల్లో విలాసాల్లో మునిగి తేలి ప్రపంచాన్ని మరిచిపోవడమే మన ప్రపంచం అనుకుంటున్నాం. ఇక్కడ మందు బాటిళ్లు, చికెన్ ముక్కలు, సిగరెట్ డబ్బాలే కాదు అంతకన్నా మత్తు నిచ్చే మనుషులు ఉన్నారని మరిచిపోతున్నాం. క్లబ్బులు, పబ్బులే కాదు, మనల్ని తిరిగి మనుషుల్ని చేసే పుస్తకాలు ఉన్నాయని, మన స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం వాళ్ళ ప్రాణాలనే పణంగా పెట్టిన పోరాట యోధులు ఉన్నారని మరిచిపోతున్నాం. ఎప్పుడంటే అప్పుడు బిర్యానీ ఆర్డర్ పెట్టుకొని తినే మనం కలుషిత ఆహారం తిని విగత జీవులైన విద్యార్థులు ఉన్నారని తెలుసుకోవడమే మరిచిపోతున్నాం.. అర్ధరాత్రి బెనిఫిట్ షోలకు వెళ్లి తిరిగి వచ్చే కొడుకు కోసం, భర్త కోసం తెల్లవార్లు ఎదురుచూసే తలుపు గడియ తీసే ఉంచే మన అమ్మ , భార్య మన కోసం ఉన్నారని, ఎదురుచూస్తుంటారని మరిచిపోతున్నాం. ఉన్నప్పుడు ప్రేమ చూపించండి. వాళ్లు లేనప్పుడు మీరు ప్రేమ చూపించిన తీసుకోవడానికి వాళ్లకి అవకాశం ఉండదు.

- **తిరుమల శంకర్ రాయికల్ ప్రతినిధి**

# ఓయూలో ముగిసిన ఈఎంఆర్సీ జాతీయ కార్యశాల




సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 7.... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవటం తద్వారా విద్యార్థులకు నాణ్యమైన పాఠ్యాంశాలను రూపకల్పన చేయటం అధ్యాపకులకు అనివార్యమని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి అన్నారు. సీఈసీ న్యూఢిల్లీ సహకారంతో ఎడ్యుకేషనల్ డిజిటల్ ఫ్రాంటియర్, మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ రూపకల్పనపై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్ (ఈఎంఆర్సీ) రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.అధ్యాపకులు నిరంతరం తన నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని అన్నారు. మ్యాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ (మూక్స్) ద్వారా చిట్టచివరి విద్యార్థి వరకు నాణ్యమైన విద్యను అందించవచ్చని అభిప్రాయడ్డారు. అంతర్జాతీయ మార్కెట్లో కొలువులకు కొదవలేదన్న ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి... నైపుణ్యాలు లేకపోవటం వల్లే ఉద్యోగావకాశాలు దూరమవుతున్నాయని అన్నారు. ఒక్క మెరైన్ రంగంలోనే 20 లక్షల ఉద్యోగావకాశాలున్నాయని గుర్తు చేశారు. సీఈసీ, ఈఎమ్మార్సీ అందించే కోర్సులు విద్యార్థుల నైపుణ్యాల మెరుగుదలకు ఉపయోగపడతాయని వివరించారు. దేశంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు డిజిటల్ విద్యావిధానం ఎంతగానో ఉపయోగపడుతుందని సీఈసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జగత్ భూషణ్ నడ్డా అన్నారు. అధ్యాపకులు తమ సబ్జెక్టుల్లో మ్యాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సులు రూపొందించాలని సూచించారు. 2035 వరకు 28శాతంగా ఉన్న విద్యార్థుల గ్రాస్ ఎన్రోల్ మెంట్ నిష్పత్తిని 2035 వరకు 50శాతానికి తీసుకురావాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని చేరుకోవాలంటే డిజిటల్ విద్యావిధానంతో మాత్రమే సాధ్యమని అన్నారు. ఓయూ ఈఎమ్మార్సీ ద్వారా డిజిటల్ పాఠాల రూపకల్పనకు అధ్యాపకులు ముందుకు రావాలని సూచించారు. మారుతున్న డిజిటల్ యుగంలో అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. నరేష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థులను తరగతి గదికి పరిమితం చేయటం అత్యంత కష్టసాధ్యమని... ఓపెన్ రిసోర్సెస్ నుంచి విద్యార్థులకు కావాల్సినంత జ్ఞానాన్ని పొందుతున్నారని గుర్తు చేశారు. అందుకే అధ్యాపకులు నైపుణ్యాలను పెంచుకోకపోతే విద్యార్థులు ప్రత్యామ్నాయమార్గాలను ఎంచుకుంటారని వివరించారు. మూక్స్ రూపకల్పనలో అవసరమైన నైపుణ్యాలను అధ్యాపకులు అందిపుచ్చుకోవాలని... సీఈసీ, ఈఎమ్మార్సీ ఏర్పాటు చేసిన జాతీయ కార్యశాల అందుకు అవసరమైన నైపుణ్యాలను బోధిస్తోందని ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ బి. లావణ్య అభినందించారు. అంతకు ముందు ఈఎమ్మార్సీ డైరెక్టర్ పి. రఘుపతి స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యశాలకు తెలంగాణ సహా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 152 అధ్యాపకులు హాజరయ్యారు. మొదటి రోజు పర్సనలైజ్డ్ లెర్నింగ్ - పాత్ వేస్ ఇన్ మూక్స్ అంశంపై రాయలసీమ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ వై నర్సింహులు, ఎన్ హాన్సింగ్ మూక్స్, ఆక్సెసబిలిటీ విత్ డిజిటల్ టూల్స్ అనే అంశంపై వి కెన్ డిజిటల్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ గణేష్ లోకండే, ఎథిక్స్ అండ్ డాటా ప్రైవసీ ఇన్ ది మూక్స్ ఎకో సిస్టమ్ అనే అంశంపై క్లౌడ్ సీల్ సీఈఓ శ్రీనివాస్ పల్లె అధ్యాపకులకు బోధించారు.



# ఎమ్ఆర్పీస్ గ్రామశాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్

డిండి ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్ఆర్పీస్) కామదేను గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఏం జె ఎఫ్ )నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన ముదిగొండ వెంకట్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై, మాదిగ జాతి హక్కులకై పోరడుతూ,త్వరలోనే మంద కృష్ణ మాదిగ నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమ విజయవంతానికి కృషిచేయనున్నట్లు తెలిపారు.నా నియామకానికి సహకరించిన ఎమ్ఆర్పీస్ వ్యవస్థపాక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఏం జె ఎఫ్)జిల్లా జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్,ఏం జె ఎఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్య లకు ధన్యవాదములు తెలిపారు.



## జీడిపల్లి హజ్రత్ ఖాజాబందె నవాబ్ ఉర్సు జాతరకు హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి

కల్వకుర్తి ఫిబ్రవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలంలో పర్యటించిన టాస్క్ - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి జీడిపల్లి హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు జాతరకు హాజరై దర్గా వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని,ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,మండల అధ్యక్షులు బాలరాజు,స్థానిక నాయకులు అంజి,కిష్టారెడ్డి, రమేష్ గౌడ్, కె.రఘు, దండిగయ్య,శ్రీశైలం,కెంచే శ్రీశైలం,రాములు,యాదయ్య,యాదిరెడ్డి,గణేష్ చారి, భాస్కర్,వెంకటయ్య లతో పాటు ఐక్యత ఫౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కీ,శే మామిడాల ధర్మయ్య దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ అనాజిపురం గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : అనాజీపురం గ్రామ మాజీ వర్డ్ సభ్యులు మామిడాల శ్రీనివాస్ గారి నాన్న మామిడాల ధర్మయ్య గారి దశ దిన కార్యక్రమం కి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బత్క అశోక్ హాజరై కీ,శే ధర్మయ్య చిత్ర పటాని పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి అరవింద్,నీలం సుదర్శన్, జనగాం స్వామి, బొల్లెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## వివాహ వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, ఫిబ్రవరి 07(వార్త మిర్రర్): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని గాంధీనగర్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనావత్ లక్ష్మణ్ నాయక్- పద్మ దంపతుల కుమారుడు నరేందర్ నాయక్ - లక్ష్మీ పూజ వివాహము జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాల కృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కురుమిద్ద గోపాల్, ఉప్పల కృష్ణ,మొగుదాల శంకరయ్య గునిగంటి రాజు, అబ్బు,చిలువేరు వెంకటేష్, లోకనాథం, బాకారం శీను, ఈసం బన్నీ, నేనావత్ కిరణ్ , రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఆకతాయి వేధింపుతో యువతి ఆత్మహత్య



మిర్యాలగూడ , ఫిబ్రవరి 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో పల్ల సైదులు పెద్ద కుమార్తె పల్ల వాణి (19) తన ఇంటి ముందర ఉన్న బాత్రూంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు చీరతో మెడకు ఉరి వేసుకుని మరణించింది.అదే గ్రామానికి చెందిన మద్దెల సతీష్ వేధింపుల వలన వాణి చనిపోయినదని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని రూరల్ ఎస్ఐ- 2 సిహెచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబానికి అప్పగించారు.



## కులగణన రిపోర్టును వ్యతిరేకిస్తూ, సమీక్షించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన బీసీ సంక్షేమ సంఘం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7:- (వార్తమిర్రర్) : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్ట్ ను వ్యతిరేకిస్తూ దీనిని పున: సమీక్షించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సమర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ సమ గ్ర కులగణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసిందని కులగణన సమ గ్రంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా ఎక్కడా జరగలేదని అన్నారు. బీసీల లెక్కను తక్కువ చేసి, అగ్రకులాల జనాభాను ఎక్కువ చూపారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 42శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించి ఇప్పుడేమో కాకమ్మ కథలు చెబుతూ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తా మని సీఎం రేవంత్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కుల గణనలో జరిగిన తప్పులను సరిచేయాలని లేదంటే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందన్నారు. బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్, నక్క నాగరాజు పాల్గొన్నారు

# రూ.7,83.000లు తీసుకుని మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

## బాధితుడు జాన్ వెస్లీ



మిర్యాలగూడ ఫిబ్రవరి 7:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ వాడకు చెందిన జంపాల సాంబశివరావు, భార్య అంజమ్మ, జంపాల శ్రీనివాసు, జంపాల సంధ్యలు 25 ఆగస్టు 2020న రూ.7,83,000లు మిర్యాలగూడలో డబ్బులు తీసుకొని మోసం చేశారనీ వారిపై చర్యలు తీసుకోవాలని న్యాయం చేయాలని శుక్రవారం స్థానిక ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కొమ్ము జాన్ వెస్లీ ఫిర్యాదు చేశానని విలేఖరులకు తెలిపారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీకి చెందిన, ఉప్పల్ ప్రాంతంలో బిజినెస్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ ఉన్న జాన్ వెస్లీ విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. నాకు జంపాల శ్రీనివాస్, సంధ్యల కుటుంబము ద్వారా మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ వాడకు శ్రీనివాసులు వారి సోదరులు జంపాల సాంబశివరావు, అంజమ్మలు పరిచయమయ్యారన్నారు.

వ్యక్తిగత, వ్యాపార అవసరాల నిమిత్తం , మెడికల్ షాపులో పెట్టుబడి కొరకు, తన కుమార్తెకు మెడికల్ చదువు గురించి నమ్మించి పలు దఫాలుగా ఒకసారి రూ.12,00,000లు పన్నెండు లక్షల రూపాయలు తీసుకున్నారన్నారు. డబ్బులకు ప్రతి నెల వడ్డి చెల్లిస్తానని చెప్పి నమ్మకంగా ఉంటూ, కొద్ది నెలలు వడ్డీ ఇచ్చి తర్వాత సుమారు 3 సంవత్సరాలుగా వడ్డి, అసలు మొత్తం 12,00,000 రూపాయలు ఇవ్వకుండా మానసికంగా వేధిస్తున్నారు. అట్టి డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే నన్ను కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదరిస్తున్నారన్నారు.

### అయితే అట్టి డబ్బులు నేను

వేరే మహిళ దగ్గర నుండి అప్పుగా తీసుకుని ఇప్పించాను , ఆమె నన్ను ఒత్తిడి చేయగా ఒకసారి నేను కె.అంజమ్మను ఫోనులో గట్టిగా మాట్లాడిన సంఘటనను సాకుగా అలుసుగా తీసుకుని, అంజమ్మ, సాంబశివరావు, శ్రీనివాస్ , సంధ్య మొదలగు వారు నన్ను బూతులు తిడుతూ మాదిగ లంజ కొడకా నీవు మమ్మల్ని డబ్బులు అడుగుతావా, నీకు మేము డబ్బులు ఇవ్వమని, ఏం చేసుకుంటావో చేసుకో, ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో, నీవు ఇంకోసారి మా వద్దకు వస్తే, నిన్ను నీ కుటుంబాన్ని లేపేస్తామని, అంతు చూస్తామని బెదిరించారన్నారు. గత నెల సాంబశివరావు నాతో ఫోన్ లో మాట్లాడుతూ నేను గతంలో 3 మర్డర్స్ చేశానని బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. నాపైన మిర్యాలగూడ పోలీసు స్టేషన్ లో రౌడి షీట్ కూడా ఉంది, డబ్బుల గురించి నేను గాని నా తరపున ఎవరైనా ఇంటికి వస్తే మిమ్మల్ని చంపేస్తానని బెదిరిస్తున్నాడన్నారు. అయితే ఒక వైపు నాకు అప్పులు ఇచ్చిన వారికి నేను అప్పు తీసుకొని ఆమె అప్పు చెల్లించానన్నారు. ఆ అప్పు ప్రతినెలా చెల్లించలేక తీవ్రంగా మానసిక వేదనకు గురవుతున్నానన్నారు. క్రైస్తవ దళితుడనయిన నన్ను నమ్మించి మోసం చేసి 12,00,000 రూపాయలు డబ్బులు తీసుకుని ఇవ్వకుండా కులం పేరుతో, దూషిస్తూ సుమారు రూ.12 లక్షలకు పైగా నష్టపరిచిన వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకొని, రక్షణ కల్పించి, న్యాయం చేయాలని వేడుకొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకం

## మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్

మిర్యాలగూడ ,ఫిబ్రవరి 7:- (వార్త మిర్రర్) : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టడం ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి ఎమ్మెల్సీ అన్నారు స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 30 ఏళ్ల పాటు మందకృష్ణ మాదిగ చేసిన సుదీర్ఘ పోరాట ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేశారని చెప్పారు. మందకృష్ణ మాదిగకు వచ్చే సంవత్సరం పద్మ విభూషణ్ అవార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో బీసీ కులగణన చేపట్టడం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసిందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ చేసే విషయంలో కొన్ని లోటుపాట్లు జరిగాయని వాటిని సవరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలని కోరారు. అట్లడుగు ఉప కులాలు ఏ గ్రేడ్ లో ఉండాల్సింది పోయి సీ,డీ గ్రేడ్ లో వేశారని, సి,డి గ్రేడ్ లో ఉండాల్సిన ఉపకులాలు ఏ గ్రేడ్ లోకి వచ్చాయని వీటిని పునం పరిశీలించి సవరించాలని కోరారు. మాదిగలకు 11 శాతం మాలలకు ఐదు శాతం రిజర్వేషన్ కేటాయించారని భవిష్యత్తులో పెంచే రిజర్వేషన్ను మాదిగలకు వర్తించే విధంగా చూడాలని కోరారు. రాజకీయ నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మాదిరిగానే ఆంధ్రాలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



రేవంత్ రెడ్డి ఒప్పుకుంటే ఏపీ రాజధానిలో రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు సన్మానిస్తామని తెలిపారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి దోసపాటి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద సత్యం, తెడ్ల రమేష్, శ్రీనివాస్ ఉన్నారు.

# హైరిస్క్ జోన్‌లో వందేభారత్!

**కవచ్ వ్యవస్థతో ఇంకా కాని అనుసంధానం.. దేశంలో ఒకే వందేభారత్ రైలుకు కవచ్**

**తెలంగాణలోని ఐదు రైళ్లు ప్రమాద జోన్‌లోనే..లోకోమోటివ్‌లలో మాత్రమే కవచ్ పరికరం**

**ట్రాక్, స్టేషన్లలో లేకపోవటంతో అవి నిరుపయోగమే.. కవచ్ లేకుండానే వందేభారత్‌లను పెంచుతున్న రైల్వేశాఖ**

కుదుపులు లేని వేగవంతమైన ప్రయాణం, ఆధునిక కప్లింగ్ సిస్టం వల్ల కోచ్‌ల మధ్య సమన్వయం, 'కవచ్' ఏర్పాటుతో ప్రమాదాలకు అతి తక్కువ ఆస్కారం.. వందేభారత్ రైళ్ల గురించి రైల్వే శాఖ చెప్పే విశేషాలివి. నిజానికి ఈ రైళ్లు హై రిస్క్ జోన్‌లో పరుగు పెడుతున్నాయి. ఒక్క ప్రాంతంలో తప్ప మరెక్కడా రైలు ప్రమాదాలు నివారించే కవచ్ వ్యవస్థ ఈ రైళ్లలో లేదు. ఢిల్లీ%-%ఆగ్రా, మధుర%-%పల్వాల్ సెక్షన్ల మధ్య 86 కి.మీ. నిడివిలో మాత్రమే వందేభారత్ రైళ్లు సురక్షితంగా ప్రయాణిస్తాయి. మిగతా ప్రాంతాల్లో సాధారణ రైళ్లకు ఉన్న ప్రమాద భయం వీటినీ వెంటాడుతోంది. గంటకు 50 – 70 కి.మీ. సగటు వేగంతో ప్రయాణించే సాధారణ రైళ్లు నిరంతరం 'రిస్క్'లో ఉంటే.. 100 కి.మీ. సగటు వేగం (గరిష్టం 130 కి.మీ.)తో దూసుకెళ్లే వందేభారత్ రైళ్లు హై రిస్కులో ఉన్నాయని స్పష్టమవుతోంది. తెలంగాణ మీదుగా నడుస్తున్న ఐదు వందేభారత్ రైళ్లు ప్రమాదకరంగానే పరుగు పెడుతున్నాయి. పట్టాలపై రైళ్ల అధిక సాంద్రత, సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరించకపోవటం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయి. %-% సాక్షి, హైదరాబాద్



### ఆ పరికరం నిరుపయోగమే..

ప్రస్తుతం వందేభారత్ రైళ్లలో కవచ్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు. లోకో పైలట్ నిర్లక్ష్యంగా ఉన్నా, తప్పుడు సిగ్నల్‌తో వేరే రైళ్లకు చేరువగా దూసుకెళ్లినా రైలు తనంతట తానుగా బ్రేక్ వేసుకుంటుందనే భావన చాలా మందిలో ఉంది. కానీ, రైళ్ల లోకోమోటివ్‌లలో మాత్రమే కవచ్ యంత్రం ఉంటే నిరుపయోగమే. కవచ్ వ్యవస్థ పనిచేయాలంటే, రైలు ఇంజిన్లలో కవచ్ పరికరం ఉండటంతో పాటు, ప్రతి స్టేషన్‌లో కవచ్ వ్యవస్థ ఉండాలి. అక్కడి ట్రాక్ వెంట ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్స్ ఏర్పాటు చేయాలి. ట్రాక్ వెంట ఆప్టిక్ ఫైబర్ కేబుల్ ఉండాలి. వీటిని అనుసంధానిస్తూ ఆ మార్గంలో నిర్ధారిత నిడివిలో టెలికం టవర్లు ఏర్పాటు చేయాలి. ఇవన్నీ అనుసంధానమై పనిచేసినప్పుడే రైళ్లు వాటంతట అవి ప్రమాదాన్ని నివారించుకోగలవు. లోకో పైలట్లను కవచ్ వ్యవస్థ అప్రమత్తం చేస్తుంది. మిగతావి ఏవీ లేకుండా కేవలం ఇంజిన్లలో కవచ్ పరికరంతో పరుగుపెట్టే వందేభారత్‌లు ప్రమాదాన్ని నివారించుకోలేవని నిపుణులు స్పష్టంచేస్తున్నారు.

### ఒకే మార్గంలో..

ఢిల్లీ%-%ఆగ్రా మధ్య దేశంలోనే అత్యంత వేగవంతమైన రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్ పరుగు పెడుతోంది. దీని వేగం గంటకు 160 కి.మీ.. ఈ వేగాన్ని సాధారణ ట్రాక్ తట్టుకోలేదన్న ఉద్దేశంతో ఆ మార్గంలో 125 కి.మీ. ప్రత్యేక ట్రాక్ నిర్మించారు. అదే మార్గంలోని మధుర%-%పల్వాల్ సెక్షన్ల మధ్య 86 కి.మీ. మేర పూర్తిస్థాయి కవచ్ వ్యవస్థ ఏర్పాటైంది. ఆ మార్గంలో మాత్రమే రైళ్లు కవచ్ రక్షణతో ఉన్నట్టు. ఆ మార్గంలో ఒకే ఒక వందేభారత్ రైలు నడుస్తోంది. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని లింగంపల్లి%-%వికారాబాద్%-%వాడీ సెక్షన్ల మధ్య 245 కి.మీ. మేర కవచ్ ఏర్పాటైంది. కానీ ఆ మార్గంలో వందేభారత్ రైలు తిరగటం లేదు. మన్మాడ్%-%ముధే?డ్%-%డోన్ మధ్య 959 కి.మీ... బీదర్%-%పర్భణి మధ్య 241 కి.మీ. మేర కవచ్ వ్యవస్థ ఏర్పాటైంది. నార్తర్న్ రైల్వే పరిధిలో కూడా కొంతమేర ఉంది. మొత్తంగా 1,548 రూట్ కి.మీ. మేర మాత్రమే ఇది ఏర్పడింది. మరో 3 వేల కి.మీ.లో పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వం వందేభారత్ రైళ్లను పెంచటంపై ప్రదర్శిస్తున్న వేగం.. కవచ్ వ్యవస్థ ఏర్పాటులో చూపటం లేదు.

# కాస్మెటిక్స్ విభాగంలోకి అనన్య బిర్లా



## ఈ ఏడాది కొత్త వెంచర్ ఆవిష్కరణ

ముంబై: వ్యాపార దిగ్గజం కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్య బిర్లా (30) తాజాగా సౌందర్య సాధనాలు, కాస్మెటిక్స్ విభాగంలోకి అడుగుపెట్టనున్నారు. ఈ ఏడాది కొత్త వెంచర్ ద్వారా పలు బ్యూటీ, పర్సనల్ కేర్ బ్రాండ్లను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టనున్నారు. అంతర్జాతీయ ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ అంశాలపై అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో భారతీయ వినియోగదారులు, దేశీ బ్రాండ్ల నుంచి మరింతగా ఆశిస్తున్నట్లు అనన్య ఒక ప్రకటనలో తెలిపారు. వారి ఆకాంక్షలను తీర్చే విధంగా తమ ఉత్పత్తుల శ్రేణి ఉంటుందని ఆమె పేర్కొన్నారు. అయితే, వెంచర్ పేరు, పెట్టుబడి ప్రణాళికలు మొదలైన వివరాలను వెల్లడించలేదు. ప్రస్తుతం ఏటా 10%-%11 శాతం వృద్ధి చెందుతున్న పర్సనల్ కేర్ మార్కెట్ 2028 నాటికి 34 బిలియన్ డాలర్లకు చేరొచ్చనే అంచనాలు ఉన్నాయి. 17 ఏళ్ల వయస్సులోనే అనన్య బిర్లా సూక్ష్మ రుణాల సంస్థ స్వతంత్ర మైక్రోఫిన్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం ఇది దేశీయంగా రెండో అతి పెద్ద ఎన్‌బీఎఫ్‌సీ%-%ఎంఎఫ్ఐగా కార్యకలాపాలు సాగిస్తోంది. గాయని, పాటల రచయిత కూడా అయిన అనన్య.. 62 బిలియన్ డాలర్ల ఆదిత్య బిర్లా గ్రూప్ బోర్డులో డైరెక్టరుగా ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సెక్టోరియల్, స్పెషల్ ఆఫీసర్ల నియామకం సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్





మిర్యాలగూడ ఫిబ్రవరి 7:- (వార్తమిర్రర్) : నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎన్నికలల్లో భాగంగా మిర్యాలగూడ డివిజన్ లో మండలాల వారిగా సెక్టోరియల్ ఆఫీసర్లు, స్పెషల్ ఆఫీసర్లను నియమించినట్టు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ, దామరచర్ల, అడవిదేవులపల్లి మండల పోలింగ్ కేంద్రాలకు సెక్టోరియల్ ఆఫీసర్గా మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్.హరిబాబు, మాడ్గులపల్లి, వేములపల్లి మండల పోలింగ్ కేంద్రాలకు మాడుగులపల్లి తహసీల్దార్ సురేష్, త్రిపురారం, నిడమానూరు మండలాలకు తహసీల్దార్ కృష్ణయ్య, అనుముల, పేదదవూర, తిరుమలగిరి సాగర్ మండలాలకు స్పెషల్ ఆఫీసర్ గా యాదగిరిలను నియమించినట్టు ఆయన తెలిపారు. డివిజన్ లోనీ మిర్యాలగూడ మండలంలో 811 మంది, దామరచర్ల మండలంలో 55, అడవిదేవులపల్లిలో 8, త్రిపురారంలో 77, నిడమానూరులో 49, అనుములలో 91, తిరుమలగిరి సాగర్ లో 43, పేదవూరలో 103, వేములపల్లి లో 45, మాడుగులపల్లిలో 32 మంది ఓటర్లున్నారని తెలిపారు. ఈ నెల 27న జరగనున్న పోలింగుకు ముందు ఏర్పాట్లను వారు పరిశీలిస్తారని, సౌకర్యాలు కల్పిస్తారని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ఎన్. హరిబాబు ఉన్నారు.




# ఏబీవిపి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

దేవరకొండ ఫిబ్రవరి 07 వార్త మిర్రర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంత్ సందర్భంగా క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది, దాంట్లో భాగంగా స్థానిక దేవరకొండ ఎం కె ఆర్ డిగ్రీ కళాశాల పాట మైదానంలో డిగ్రీ మరియు ఇంటర్ విద్యార్థులకు క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ గారు పాల్గొని ఈ పోటీలను ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ముందుండాలని వారు అన్నారు, విద్యార్థులందరూ కూడా డ్రగ్స్ మరియు బెట్టింగ్ యాప్స్ కి దూరంగా ఉండాలని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎబివిపి ఉమ్మడి నల్గొండ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకూరి శ్రీకాంత్, లింగాల రాకేష్, దమోజు అమితేష్, సంతోష్, ఆసిఫ్, ఉమర్ ఫరూక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# మొబైల్ టారిఫ్‌లు పెంచింది చాలదు.. మరింత పెంచాల్సిందే..

ఇప్పటికే పలు విడతలుగా మొబైల్ టెలిఫోన్ చార్జీలను పెంచినప్పటికీ.. మరింత పెంపు అవసరమని భారతీ ఎయిర్‌టెల్ వైస్ చైర్మన్, ఎండీ గోపాల్ విఠల్ వ్యాఖ్యానించారు. టెలికం రంగ ఆర్థిక స్థిరత్వం కోసం ఇది అవసరమన్నారు. డిసెంబర్ క్వార్టర్ కంపెనీ త్రైమాసిక ఫలితాల అనంతరం ఇన్వెస్టర్లతో ఏర్పాటు చేసిన ఎర్నింగ్స్ కాల్‌లో భాగంగా ఆయన ఈ అంశంపై మాట్లాడారు. నెట్‌వర్క్‌పై పెట్టుబడులు తగ్గించి, ట్రాన్స్‌మిషన్ సామర్థ్యం పెంపుపై దృష్టి పెట్టినట్టు చెప్పారు. తద్వారా కస్టమర్ల అనుభవంలో అంతరాలను తొలగించి, గృహ బ్రాడ్‌బ్యాండ్ సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. "2023%-%24 కంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మూలధన వ్యయాలు తక్కువగా ఉంటాయి. 2025%-%26లోనూ మరింత తగ్గుతాయి. డిజిటల్ సామర్థ్యాల ఏర్పాటుపై మేము పెట్టిన దృష్టి ఇప్పుడు ఫలితాలనిస్తోంది"అని చెప్పారు. భారత్‌లో సగటు టెలికం యూజర్ నుంచి వచ్చే ఆదాయం (ఏఆర్‌పీయూ) ప్రపంచంలోనే తక్కువగా ఉందన్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుని, నిలకడైన రాబడుల కోసం మరో విడత టారిఫ్‌లకు చికిత్స అవసరమని వ్యాఖ్యానించారు. గతేడాది జూలైలో ఎయిర్‌టెల్ సహా ఇతర టెలికం కంపెనీలు టారిఫ్‌లను సగటున 10%-%21 శాతం మధ్య పెంచడం గమనార్హం. మార్జిన్లు తక్కువగా ఉండే హోల్‌సేల్ వాయిస్, మెస్సేజింగ్ సేవల నుంచి ఎయిర్‌టెల్ తప్పుకుంటున్నట్టు విఠల్ ప్రకటించారు. కంపెనీ లాభాలపై దీని ప్రభావం ఉండదన్నారు. డిసెంబర్ త్రైమాసికంలో ఎయిర్‌టెల్ రూ.16,134 కోట్ల లాభాలను నమోదు చేయడం గమనార్హం. ఒక్కో యూజర్ నుంచి సగటున రూ.245 ఆదాయం సమకూర్చుకుంది. ఇది కనీసం రూ.300 ఉండాలని ఎయిర్‌టెల్ ఎప్పటినుంచో చెబుతూ వస్తోంది.

